# పారిశుధ్ధ్యమే ప్రజారోగ్యానికి పునాది !

**(19 నవంబర్ "ప్రపంచ మరుగుదొడ్ల దినం" సందర్భంగా)**

ఇంటికి, మన జీవితాలకు మరుగుదొడ్డి కేంద్ర బిందువు. మరుగు దొడ్డి సౌకర్యం మానవ హక్కు, అది శుభ్రంగా, సురక్షితంగా ఉండాలి. పారిశుద్ధ్యం లోపిస్తే రోగాలు ప్రబలుతాయి. సంఘర్షనలు, ప్రతికూల వాతావరణ మార్పులు, విపత్తులు, అశ్రద్ధ లాంటి కారణాల వల్ల పారిశుధ్యం ప్రమాదంలో పడుతుంది. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు–06 ఆధారంగా "2030 నాటికి అందరికీ సురక్షిత మరుగుదొడ్లు" అనే నిర్ణయం నేటికీ నత్తనడకగానే కదులుతున్నది. 2023 వివరాల ప్రకారం 3.5 బిలియన్ల జనానికి పారిశుద్ధ్యం అందడం లేదని, ఇందులో 419 మిలియన్లు నేటికీ బహిరంగ స్థలాల్లో మలమూత్ర విసర్జన చేస్తున్నారని తెలుస్తున్నది. అలాగే 2.2 బిలియన్ల ప్రజలకు సురక్షిత తాగు నీటి సౌకర్యాలు లేవని, అందులో 115 మిలియన్లు ఉపరితల నీటిని వాడుతున్నారని తేలింది. పరిశుభ్రత విషయంలో 2 బిలియన్లు పరిశుభ్రతకు దూరంగా ఉన్నారని, అందులో 653 మిలియన్లకు ఎలాంటి కనీస సౌకర్యం లేదని గమనించబడింది.

మరుగుదొడ్లు – ఆత్మ గౌరవానికి ప్రతీకలు:

మానవ గౌరవానికి, ముఖ్యంగా మహిళలు, బాలికల గౌరవానికి ప్రతీకలు మరుగుదొడ్లు. మరుగుదొడ్లు, పారిశుధ్యం లోపిస్తే, మానవ వ్యర్థాలు పర్యావరణంలోకి చేరి ప్రమాదకర వ్యాధులకు కారణం అవుతాయి. అసురక్షిత నీరు, పారిశుధ్య లోపం, అపరిశుభ్రత కారణాలతో ప్రతి రోజు వెయ్యి మంది ఐదేళ్ల లోపు పిల్లలు మరణిస్తున్నారని గణాంకాలు తెలుపుతున్నాయి. మరుగుదొడ్ల కనీస అవసరాన్ని గుర్తించిన వరల్డ్ టాయిలెట్ ఆర్గనైజేషన్ 2001లో ప్రారంభించిన "ప్రపంచ మరుగుదొడ్ల దినం(వరల్డ్ టాయిలెట్ డే)"ను 2013లో ఐరాస అధికారికంగా నిర్వహిస్తున్నది. ప్రపంచ మరుగుదొడ్ల దినం – 2024 థీమ్‌గా "శాంతికి పారిశుద్ధ్యం(సానిటేషన్ ఫర్ పీస్)" అనే అంశాన్ని తీసుకున్నారు. ఈ ఏడాది ప్రచారాంశంగా "మరుగుదొడ్లు–శాంతికి నెలవులు" అనబడే అంశాన్ని తీసుకొని మరుగుదొడ్ల పిరాధాన్యాన్ని సామాన్య జనాలకు, ముఖ్యంగా నిరుపేదలకు వివరించుట జరుగుతుంది. టాయిలెట్లు మనిషులకు, వారి వ్యర్థాలకు మధ్య అడ్డుగోడలుగా పని చేస్తాయి.

మరుగుదొడ్లతో మానవాళి ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ సమాంతరంగా జరుగుతాయి.

స్వచ్ఛ భారత్ మిషన్ – మరుగుదొడ్ల సౌకర్యం:

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2014లో చేపట్టిన "స్వచ్ఛ భారత్ మిషన్" పథకంలో భాగంగా 11 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు 2.23 లక్షల కమ్యూనిటీ పారిశుద్ధ్య కాంప్లెక్సులు నిర్మించబడ్డాయి. 2019–21 నాటికి 82.5 శాతం గృహాలకు మరుగుదొడ్డి సౌకర్యం కల్పించబడింది. భారత్‌ను బహిరంగ మలమూత్ర విసర్జనరహిత దేశంగా మార్చాలనే సదుద్దేశంతో స్వచ్ఛ భారత్ చేపట్టడం, ఉత్తమ ఫలితాలను సాధించడం జరిగింది, జరుగుతూనే ఉన్నది. 2923 నాటికి దేశవ్యాప్తంగా 4.4 లక్షల గ్రామాలు (75 శాతం) బహిరంగ మలమూత్ర విసర్జనరహిత గ్రామాలుగా ప్రకటించబడ్డాయని, 2024–25 నాటికి అన్ని గ్రామాలు ఆ స్థాయికి చేరాలని ప్రభుత్వం కంకణం కట్టుకోవడం హర్షదాయకం.

మరుగుదొడ్ల సౌకర్యం అత్యంత అవసర నిర్మాణమని, అది మన కుటుంబ పరువు ప్రతిష్టలకు కారణమని, మహిళలు/బాలికలకు అది అత్యంత ఆత్మ గౌరవాన్ని ప్రసాదిస్తుందని గమనించి అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ చేయూతతో మరుగుదొడ్ల సౌకర్యాలను పొంది మన ఆరోగ్యాలతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగం అవుదాం, భారత్‌ను బహిరంగ మలమూత్ర విసర్జన రహిత దేశంగా సగర్వంగా ప్రకటిద్దాం.

**– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి**
9949700037

# నైమిశంలో అద్భుతంగా జరిగిన కాప్రా మల్కాజిగిరి కవుల వేదిక వారి కార్తీక వనభోజనాల వేడుక



హైదరాబాద్, నవంబర్ 18:శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భముగా జిడ్డు క్రిష్ణమూర్తి కేంద్రం నైమిశంలో కాప్రా మల్కాజిగిరి కవుల వేదిక కార్తీక వనభోజనాల వేడుకను అద్భుతంగా నిర్వహించింది. మొదట కార్యక్రమ నిర్వాహకుడు శ్రీ గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్ గారు అందరికి స్వాగతం పలికారు. వేదిక మార్గదర్శకుడు మరియు సినీటీవి గేయ రచయిత శ్రీ మౌనశ్రీ మల్లిక్ గారు కవుల వేదిక గురించి వివరించి అతిథులకు మరియు ఆహ్వానితులు బాగా స్పందించినందుకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రఖ్యాత మనస్తత్వవేత్త శ్రీ శ్రీక్రిష్ణ గారు మనిషి తనకు తనే మిత్రుడని, తనకు తనే శత్రువని చెబుతూ మనోవికాసానికి తీసుకొనవలసిన పద్ధతులను చక్కగా వివరించారు. ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి గారు తను వివిధ సంస్థలకు ఇచ్చిన మరియు ప్రఖ్యాతి పొందిన వ్యాపార ప్రచార ప్రకటనల గురించి వివరించారు. కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యక్షురాలు శ్రీమతి రాధా కుసుమ గారు అంత్యాక్షరి పాటల కార్యక్రమాన్ని చాలా ఉత్సాహభరితంగా నిర్వహించారు. తెలుగువెలుగు ప్రధాన కార్యదర్శి శ్రీ మోటూరి నారాయణరావు గారు తంబోలా ఆట కార్యక్రమాన్ని వినోదభరితంగా నిర్వహించారు. ప్రముఖ పద్యకవి డాక్టర్ రాధశ్రీ గారు ఆశు పద్యాలు పాడి అందరిని అలరించారు. సినీగేయ రచయిత కవి శ్రీ సాదనాల వేంకటస్వామినాయుడు గారు కవి సమ్మేళనమును చక్కగా నిర్వహించారు. విశ్రాంత అటవీశాఖ అధికారి శ్రీ అంబటి లింగ క్రిష్ణారెడ్డి గారు కవులను అతిథులను ఉత్తరీయాలతో కప్పి సత్కరించారు. శ్రీ పసీరా, శ్రీ గొడుగు యాదగిరిరావు, శ్రీమతి శోభ దేశ్ పాండే, శ్రీమతి కొలచన శ్రీసుధ, శ్రీమతి పద్మావతి, శ్రీ వీరరాఘవులు, శ్రీ జె వి కుమార్, డాక్టర్ అర్వ రవీంద్రబాబు మొదలగు 25 మంది కవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమలో మొత్తం 40 మంది పాల్గొని కార్యక్రమాని విజయవంతంచేశారు మరియు ఆసాంతం ఆస్వాదించారు. ఈ వేదిక ద్వారా భవిష్యత్తులో మరెన్నో మంచి కార్యక్రమాలను నిర్వహించాలని అందరు తమ అభిమతాన్ని వ్యక్తపరిచారు..

# పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి ఎక్స్‌గ్రేషియాను ప్రకటించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 18ఉత్తరప్రదేశ్ లోని ఝాన్సీ వైద్య కళాశాలలో ప్రాణనష్టం జరిగినందుకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు సంతాపాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో స్థానిక పాలనా యంత్రాంగం బాధితులకు చేతనైన ప్రతి ఒక్క సహాయాన్ని అందించ డంలో నిమగ్నం అయిందని ఆయన హామీనిచ్చారు.

ఎక్స్ లో పొందుపరిచిన ఒక సందేశంలో ప్రధాని ఈ కింది విధంగా పేర్కొన్నారు:

"హృదయవిదారకం! ఉత్తరప్రదేశ్ లో ఝాన్సీలో మెడికల్ కాలేజీలో మంటలు చెలరేగడంతో జరిగిన దుర్ఘటన బాధాకరం. ఏ పాపం ఎరుగని తమ చిన్నారులను ఈ అగ్నిప్రమాదం కారణంగా కోల్పోయిన వ్యక్తులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఈ అంతులేని దు:ఖాన్ని వారు ఓర్చుకొనే శక్తిని వారికి ఇవ్వాల్సిందిగా ఆ పరమాత్మను నేను ప్రార్థిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో స్థానిక పాలనా యంత్రాంగం సహాయక, ఉపశమన చర్యలను చేపట్టడంలో చేతనైన అన్ని ప్రయత్నాలను చేయడంలో నిమగ్న మైంది:

ఉత్తరప్రదేశ్ లోని ఝాన్సీ వైద్య కళాశాలలో సంభవించిన అగ్నిప్రమాదంలో ప్రాణాలను కోల్పోయిన వారి ఆత్మీయులకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎమ్ఎన్ఆర్ఎఫ్) నుంచి రూ. 2 లక్షల వంతున ఎక్స్–గ్రేషియాను కూడా శ్రీ నరేంద్ర మోదీ ప్రకటించారు.

ఈ దుర్ఘటనలో గాయపడిన వారికి రూ. 50,000 వంతున ఇస్తారని ఆయన తెలిపారు.

సామాజిక ప్రసార మాధ్యమ వేదిక ఎక్స్ లో ప్రధానమంత్రి కార్యాలయం (పీఎమ్ఓ) ఈ కింది విధంగా పేర్కొంది:

"ఉత్తరప్రదేశ్ లోని ఝాన్సీ మెడికల్ కాలేజీలో అగ్నిప్రమాదంలో ప్రాణాలను కోల్పోయిన వారి ఆత్మీయులకు పీఎమ్ఎన్ఆర్ఎఫ్ నుంచి రూ. 2 లక్షల వంతున ఎక్స్–గ్రేషియాను ప్రధాన మంత్రి @narendramodi ప్రకటించారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారికి రూ. 50,000 వంతున ఇస్తారు.

# ఇఫీ 2024లో మెరుగైన నైపుణ్యాలతో మెరిసే భవిష్యత్తు సృజనశీలురు

న్యూఢిల్లీ, నవంబర్ 18ట్రాన్స్‌ఫార్మేటివ్ క్రియేటివ్ మైండ్స్ ఆఫ్ టుమారో (సీఎంవోటీ) కార్యక్రమం ద్వారా భారతీయ సినిమా భవిష్యత్తు ప్రధానాంశంగా ఈ నెల 18 నుంచి 26 వరకు 55వ భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవం (ఇఫీ) జరగనుంది. "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" వేడుకల్లో భాగంగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో చలనచిత్ర నిర్మాణంలో దేశంలో యువ ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించేందుకు సీఎంవోటీ వెలుగురేఖగా మారనుంది.

సినిమా రూపకల్పనలో అన్ని రకాలుగా తోడ్పాటు అందించే అతి పెద్ద వేదికగా, ఔత్సాహిక సినిమా దర్శకులు, ఈ రంగంలో అనుభవజ్ఞుల మధ్య చర్చలు, నైపుణ్య శిక్షణ జరిగేలా సీఎంవోటీ ప్రోత్సాహక వాతావరణం కల్పిస్తుంది.

ఈ ఏడాది 13 ఫిలిం మేకింగ్ విభాగాల్లో 100 మంది యువ ప్రతిభావంతులను సీఎంవోటీ కార్యక్రమానికి ఆహ్వానించారు. గతంలో 10 విభాగాల్లో 75 మందిని మాత్రమే పాల్గొనేవారు.

చిన్న స్థాయిలో తమ ప్రయాణం ప్రారంభించి అంతర్జాతీయ ప్రశంసల దాకా ఎదిగి, సరిహద్దులకు అతీతమైన విజయగాథలను సీఎంవోటీ పూర్వ విద్యార్థులు లిఖించారు. డూన్, నిమోనా, మెగ్ 2 తదితర మిలియన్ల డాలర్ల హాలీవుడ్ బ్లాక్‌బస్టర్‌లకు పనిచేయడం లేదా కేన్స్, టొరంటో, బెర్లినాలే, ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డుల్లో ప్రశంసలు పొందడం కావచ్చు, వారు అంతర్జాతీయ వేదికలపై తమ ఉనికిని చాటుతూ సృజనాత్మక రంగంలో చెరగని ముద్ర వేశారు.

వీరంతా ఇఫీ షార్ట్ ఫిలిం మేకింగ్ ఛాలెంజ్‌లో ఐదు సీఎంవోటీ బృందాలకు వారి స్ఫూర్తిదాయక ప్రయాణాల్లోని విషయాలను పంచుకుంటూ మార్గదర్శకత్వం వహిస్తారు.

ఈ కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూ కశ్మీర్‌తో సహా భారతదేశంలోని ప్రతి మూల నుంచి 225 మంది సృజనాత్మకత కలిగిన యువ ప్రతిభావంతులను తీర్చిదిద్దింది. ఈవిధంగా పూర్తి స్థాయి మద్దతు అందించే అంతర్జాతీయ వేదికల్లో ఒకటిగా, తరువాతి తరం సినిమా కథకులను ప్రోత్సహించే విషయంలో భారత్ సంకల్పానికి నిదర్శనంగా ఇది నిలుస్తుంది.

ఈ ఏడాది సీఎంవోటీకి విశేష స్పందన లభించింది. 13 విభిన్న సినిమా క్రాఫ్టు విభాగాల్లో 1,070 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఒరిస్సా, అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, జార్ఖండ్, మేఘాలయ, మిజోరాం వంటి రాష్ట్రాలు, పాండిచ్చేరి, లక్షద్వీప్, అండమాన్ వంటి కేంద్రపాలిత ప్రాంతాలతో సహా భారతదేశం నలుమూలల నుంచి ఎంట్రీలు వచ్చాయి. ఎక్కువ శాతం దరఖాస్తులు దర్శకత్వం, హెయిర్ అండ్ మేకప్, సినిమాటోగ్రఫీ విభాగాల్లోనే వచ్చాయి.

# ఏఐ విసురుతున్న నైతిక, ఆర్థిక సవాళ్లను గురించి వివరిస్తూ సమాచారాన్ని రూపొందించేవారి మేధో సంపత్తి హక్కులను కాపాడాలని పిలుపునిచ్చిన కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 18జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలోని నేషనల్ మీడియా సెంటర్లో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వేడుకలు నిర్వహించింది. కేంద్ర సమాచార, ప్రసారాలు, రైల్వేలు, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి శ్రీ అశ్వనీ వైష్ణవ్, కేంద్ర సమాచార, ప్రసారాలు, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి డా. ఎల్. మురుగన్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్ పర్సన్ జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్, సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, దిగ్గజ పాత్రికేయుడు శ్రీ కుందన్ రమణ్ లాల్ వ్యాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ జాతీయ పత్రికా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. 35,000కు పైగా నమోదు చేసుకున్న వార్తాపత్రికలు, వార్తా ఛానెళ్లు, పటిష్ఠమైన డిజిటల్ మౌలిక సదుపాయాలతో కూడిన శక్తిమంతమైన, వైవిధ్యమైన భారతీయ పాత్రికేయ వ్యవస్థ గురించి ప్రధానంగా మాట్లాడారు. 4జీ, 5జీ నెట్వర్కుల్లో వచ్చిన పెట్టుబడులు – తక్కువ ధరలకే డేటాను అందించి డిజిటల్ అనుసంధానంలో భారత్‌ను ప్రపంచంలోనే ముందంజలో ఉంచాయని మంత్రి పేర్కొన్నారు.

నకిలీ వార్తల ప్రచారం మీడియాపై నమ్మకాన్ని తగ్గించడంతో పాటు, ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ మీడియా, దానిలో ప్రచురిస్తున్న కథనాల పట్ల వహిస్తున్న బాధ్యతపై విమర్శనాత్మక ప్రశ్నను శ్రీ అశ్వనీ వైష్ణవ్ తన ప్రసంగంలో లేవనెత్తారు. 1990లో విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలకు చెందిన ఎంపిక చేసిన అతి కొద్ది మందికి మాత్రమే డిజిటల్ మీడియా అందుబాటులో ఉన్నప్పుడు అభివృద్ధి చేసిన సేఫ్ హార్బర్ భావన, వినియోగదారులు సృష్టించిన కంటెంట్‌కు జవాబుదారీతనం అవసరం లేకుండా ఆన్లైన్ వేదికలకు అవకాశం కల్పించింది.

ప్రపంచవ్యాప్తంగా బూటకపు సమాచార వ్యాప్తి, అల్లర్లు, తీవ్రవాద చర్యల నేపథ్యంలో సేఫ్ హార్బర్ నిబంధనలు ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఉన్నాయా? అనే అంశంపై చర్చలు పెరుగుతున్నాయని ఆయన అన్నారు. "భారతదేశంలోని ఈ సంక్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో ఈ వేదికలు భిన్నమైన బాధ్యతలను స్వీకరించలేవా? ఈ ప్రధానమైన ప్రశ్నలు జవాబుదారీతనాన్ని, జాతీయ సమగ్రతను రక్షించే కొత్త నియమాల అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి" అని అన్నారు.

సంప్రదాయ మీడియా నుంచి డిజిటల్ మాధ్యమానికి సాగిన మార్పు, సంపాదకీయ ప్రక్రియలో భారీగా పెట్టుబడులు పెట్టే సాధారణ మీడియాపై ఆర్థికపరమైన ప్రభావాన్నిచూపించింది. డిజిటల్ వేదికలు, సంప్రదాయ పాత్రికేయ వ్యవస్థల మధ్య అసమానతను గుర్తిస్తూ, కంటెంట్ సృష్టికర్తలకు న్యాయంగా పరిహారం అందించాల్సిన అవసరాన్ని శ్రీ వైష్ణవ్ ప్రధానంగా ప్రస్తావించారు. "కంటెంట్ రూపొందించడంలో సంప్రదాయ మీడియా చేస్తున్న ప్రయత్నాలకు తగిన విధంగా న్యాయంగా పరిహారం చెల్లించాల్సిన అవసరం ఉంది" అని ఆయన తెలిపారు.

డిజిటల్ వేదికలను నడిపించే అల్గారిథంలు ఎక్కువ మందికి నచ్చే సమాచారానికే ప్రాధాన్యమిచ్చి, ప్రతిస్పందనలను ప్రేరేపించడం ద్వారా ఆదాయాన్ని అందిస్తాయి. ఎక్కువగా సంచలనమైన లేదా విభజించే కథనాలను విస్తరింపజేస్తాయి. ఇలాంటి పక్షపాతపూరితమైన పరిణామాలను, ముఖ్యంగా భారత్ వంటి వైవిధ్యమైన దేశంలో, సమాజంపై ఆ వ్యవస్థలు చూపే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకొని పరిష్కారాలను కనుగొనాలని పిలుపునిచ్చారు.

ఏఐ విస్తరణ, ఏఐ మోడళ్లకు శిక్షణ ఇచ్చేందుకు ఉపయోగిస్తున్న సమాచారాన్ని రూపొందించే వారికి నైతిక, ఆర్థిక సవాళ్లను విసురుతోంది. కృత్రిమ మేధలో వస్తున్న పురోగతుల కారణంగా సృజనాత్మక ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రమంత్రి శ్రీ అశ్వనీ వైష్ణవ్ వివరించారు. ఏఐ వ్యవస్థల ద్వారా ఎదురవుతున్న సవాళ్లను ప్రస్తావిస్తూ, వాస్తవంగా సమాచారాన్ని రూపొందించే వారి మేధో సంపత్తి హక్కుల (ఐపీ)ను కాపాడాల్సిన ఆవశ్యకతను ఆయన ప్రముఖంగా పేర్కొన్నారు. "విస్తృతమైన డేటా సెట్ల ఆధారంగా శిక్షణ పొందిన ఏఐ మోడళ్లు ప్రస్తుతం సృజనాత్మక కంటెంట్‌ను తయారుచేస్తున్నాయి. కానీ వాస్తవంగా ఆ డేటాను తయారు చేసిన వారికి దక్కాల్సిన హక్కులు, గుర్తింపు ఏమవుతున్నాయి? వారు చేసిన పనికి పరిహారం లేదా సరైన గుర్తింపు పొందుతున్నారా?" అని మంత్రి ప్రశ్నించారు. "ఇది ఆర్థిక సమస్య మాత్రమే కాదు. నైతిక సమస్య కూడా" అని అన్నారు.

రాజకీయ విభేదాలకు అతీతంగా ఈ సవాళ్లను పరిష్కరించడానికి బహిరంగ చర్చలు, సహకార ప్రయత్నాల్లో భాగం పంచుకోవాలని శ్రీ వైష్ణవ్ మీడియా నిపుణులను కోరారు. ప్రజాస్వామ్యానికి బలమైన పునాదిగా వ్యవహరించే మీడియా పాత్రను కాపాడుకోవడంతో పాటు 2047 నాటికి సామరస్యపూరితమైన, సంపన్నమైన వికసిత్ భారత్‌ను నిర్మించాల్సిన ప్రాధాన్యాన్ని వివరించారు.

తప్పుడు వార్తలను ఎదుర్కొంటూ, పాత్రికేయంలో నైతిక విలువలను పాటించడం సంప్రదాయ ముద్రణ నుంచి శాటిలైట్ ఛానళ్లకు, ఆ తర్వాత డిజిటల్ యుగానికి జర్నలిజం పరిణామం చెందడం గురించి మాట్లాడుతూ ప్రజలకు వార్త ఎంత వేగంగా చేరువ అవుతోందో డా. మురుగన్ తెలిపారు. అయినప్పటికీ నకిలీ వార్తల వల్ల ఎదురవుతున్న సవాళ్ల గురించి వివరిస్తూ, ఇవి "వైరస్‌ల కంటే వేగంగా" వ్యాపిస్తాయని అన్నారు. ఇవి జాతీయ సమగ్రతకు ముప్పు కలిగిస్తాయని, సైన్యాన్ని బలహీనపరుస్తాయని, భారత సార్వభౌమత్వాన్ని ప్రశ్నార్థకం చేస్తాయని హెచ్చరించారు.

ప్రతి వ్యక్తిని ప్రభావవంతమైన సమాచార రూపకర్తగా మార్చడంలో స్మార్ట్ ఫోన్ల పాత్రను వివరిస్తూ, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడంలో మరింత బాధ్యత, నియంత్రణ అవసరమని డా. మురుగన్ అన్నారు. వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛను రాజ్యాంగం కల్పించినప్పటికీ, వాటిని కచ్చితంగా, నైతిక బాధ్యతతో ఉపయోగించాలని ఆయన స్పష్టం చేశారు.

వార్తలను ప్రామాణీకరించడానికి, బూటకపు కథనాలను ఎదుర్కోవడానికి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ)లో ఫ్యాక్ట్ చెక్ యూనిట్‌ను ఏర్పాటు చేయడంతో సహా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేస్తున్న అన్ని ప్రయత్నాలను డాక్టర్ మురుగన్ ప్రశంసించారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ (ఐఐఎంసీ) లాంటి సంస్థల ద్వారా గుర్తింపు, ఆరోగ్యం, సంక్షేమ పథకాలతో పాటు సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలతో సహా పాత్రికేయులకు తోడ్పాటు అందించేందుకు ఉద్దేశించిన ప్రభుత్వ కార్యక్రమాలను సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు వివరించారు. పాత్రికేయ నిబంధనలను ఆధునీకీకరించేలా చేపట్టిన ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్ చట్టం–2023 లాంటి సంస్కరణలను కూడా ఆయన గుర్తు చేశారు. సాధారణ పాత్రికేయ సమావేశాలు, వెబ్ స్క్రీనింగ్‌లు, కాన్ఫరెన్స్ లు తదితరమైన వాటి ద్వారా సమాచారాన్ని వేగంగా అందించేందుకు చేస్తున్న ప్రయత్నాలను సైతం వివరించారు. న్యాయమైన, పారదర్శక, స్థిరమైన పత్రికా వ్యవస్థను నిర్మించడానికి సమష్టి కృషి చేయాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. సత్యాన్ని వెలుగులోకి తీసుకువచ్చేదిగా, విభిన్న స్వరాలకు వేదికగా, సమాజంలో సానుకూల మార్పునకు ఉత్ప్రేరకంగా నిలిచేదిగా పాత్రికేయాన్ని ఆయన అభివర్ణించారు.

జస్టిస్ రంజనా ప్రకాష్ దేశాయ్ మాట్లాడుతూ, డిజిటల్ ప్లాట్‌ఫాంలు విస్తృతంగా అందుబాటులో ఉండటం, ఆధ్యాత్మిక మీడియా, బ్లాగులు, పాడ్‌క్యాస్ట్‌ల వినియోగం వార్తలు, సమాచార ప్రసారానికి విస్తరించాయి. ఇవి జీవితాన్ని సులభతరం చేయడంతో పాటు సవాళ్లను కూడా మోసుకువచ్చాయి. ఈ విషయంలో కచ్చితమైన వార్తలు సకాలంలో మనకు చేరాలి.

పాత్రికేయ సమగ్రతను కాపాడటం, ప్రజా ప్రయోజనాలను పరిరక్షించడం, విశ్వసనీయమైన సమాచారాన్ని అందించే నైతిక వేదికగా మీడియా పనిచేసేలా చూడడం తదితర చర్యలను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చేపట్టిందని ఆమె పేర్కొన్నారు. పీసీఐ అందిస్తున్న పురస్కారాలు, ఇంటర్న్‌షిప్ కార్యక్రమాల గురించి ప్రధానంగా వివరించారు. "ఈ సంవత్సరం, వివిధ విభాగాల్లో 15 మంది పాత్రికేయులు జాతీయ ఎక్సలెన్స్ పురస్కారాన్ని అందుకున్నారు. పీసీఐ చేపట్టిన కార్యక్రమాలు జర్నలిజంలో ప్రతిభను, నైతిక విలువలను ప్రోత్సహించడమే కాకుండా, ఔత్సాహిక జర్నలిస్టులలో బాధ్యత, అవగాహనను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి" అని ఆమె తెలిపారు.

# లాలాగూడాలోని 'సాక్రెడ్ హార్ట్ చర్చి' ఖాళీ చేయాలని దక్షిణ మధ్య రైల్వే నోటీసులు



హైదరాబాద్ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: సికింద్రాబాద్ చర్చి చాలా పురాతనమైనది. దానిని 1927 లో నిర్మించారు. అక్కడ క్రైస్తవులు ప్రార్థనలు చేసుకుంటుంటారు. కాగా అది రైల్వే స్థలంలో ఉందని, దానిని ఖాళీ చేయాలని దక్షిణ మధ్య రైల్వే నోటీసులు జారీ చేసింది. దక్షిణ లాలాగూడాలోని 'సాక్రెడ్ హార్ట్ చర్చి' ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చారు. అక్రమంగా ఆక్రమించారని కారణం చూపారు నోటీసులో. ప్రాంగణంలోని 3534 చదరపు మీటర్ల ఆక్రమిత స్థలాన్ని ఖాళీ చేయాలని పేర్కొన్నారు.

ఇదిలావుండగా క్రైస్తవ సముదాయం అది వెల్ డాక్యుమెంటెడ్ చర్చి అని, ఎలాంటి అతిక్రమణలు చేయలేదని వాదిస్తోంది. రైల్వే అధికారులు అన్యాయంగా టార్గెట్ చేస్తున్నారని వాదిస్తున్నారు. ఈ చర్చిని కేథలిక్ క్రిష్టియన్లు 1927లో నిర్మించారు. అది కూడా హైదరాబాద్ నిజామ్ కాలంలో. ఆ రోజుల్లో లాలాగూడా ప్రధాన కేంద్రంగా ఉండేది.

1947లో నిజామ్ రైల్వే కంపెనీ జాతీయం అయిపోయింది. 1951లో సెంట్రల్ రైల్వే లో భాగమైంది. ఆ తర్వాత ఇండియన్ రైల్వేస్ లో దక్షిణ మధ్య రైల్వే జోన్ గా వర్గీకృతం అయింది.

# రాష్ట్రంలో పార్టీపై నిందలు వేస్తే మహారాష్ట్రలో ఓట్లు వస్తాయని మూసి నిద్ర

**– మంత్రి శ్రీధర్ బాబు ఎద్దేవ**

హైదరాబాద్ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుని బిజెపి నాయకులు మూసి నిద్ర కార్యక్రమం చేపట్టరాని మంత్రి శ్రీధర్ బాబు విమర్శిం చారు. ఆదివారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలు నిజంగా తెలుసుకోవాలనుకుంటే ఆలౌట్లు మస్కిటో కాయిల్స్ అవసరమాకిషన్ రెడ్డికి అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆ ప్రాంత వాసుల సమస్య తెల్సిరావొచ్చు. కలుషితమైన నీరు, గాలి మధ్య దుర్భర జీవితం గడుపుతున్నారు మూసి నిర్వాసితుల కష్టాలు తెలవాలంటే అక్కడికి వెళ్లి ఉండాలని సీఎం అన్నారన్నారు. రాష్ట్రంలో పార్టీపై నిందలు వేస్తే మహారాష్ట్రలో ఓట్లు వస్తాయని మూసి నిద్ర ఎంచుకున్నారు. మంచి నీరు మంచి ఇల్లు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం చూస్తుందిఓట్లు వేసి ఎంపీగా, ఎమ్మెల్యేలుగా గెలిచిన వారే ప్రక్షాళన అడ్డుపడుతున్నారు. గోడలు కడితే సరిపోతుంది అంటూ బిజెపి నాయకులు అంటున్నారుడిపిఆర్ రానివ్వండి శాస్త్రీయంగా గోడలే కట్టలో ఇంకేమైనా చెయ్యాలో సలహాలు ఇవ్వండని కోరారు.

# హిందూ హృదయ సామ్రాట్ బాల్ ఠాక్రేకు ఘన నివాళి




హైదరాబాద్ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):హిందూ సామ్రాట్ బాల్ ఠాక్రే గారి 12వ వర్ధంతి వేడుకలు శివసేన తెలంగాణ శివసేన హైదరాబాద్ లోని కాచిగూడ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ ఆద్వర్యం లో నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సుదర్శన్ మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం హిందుత్వం కోసం శ్వాస వరకు పోరాటం చేసిన గొప్ప వీరుడు హిందూ సామ్రాట్ బాల్ ఠాక్రే అని కొనియాడారిఉ. వారి ఆత్మ శాంతి చేకూరాలని ప్రార్దీనచ్రరు. ఈ కార్యక్రమం లో లీగల్ సెల్ వైస్ చైర్మన్ పి రాజేష్,సత్తయ్య శ్రీకాంత్ బాలయ్య నర్సింహా ఉపేందర్ రమేష్ వీరయ్య గోపాల్ శ్రీనివాస్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు వారికి ఘనంగా నివాళులర్పించారు

# పాకిస్థాన్‌లో హిందూ మహిళలు ఆత్మహత్య.. ఆవేదన వ్యక్తం చేసిన పవన్ కల్యాణ్

అమరావతి, నవంబర్ 18:పాకిస్థాన్‌లో హిందూ మహిళల ఆత్మహత్యల ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ ట్విట్టర్(ఎక్స్)లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భావోద్వేగంతో పోస్ట్ చేశారు. పాకిస్థాన్‌లో హిందూ సోదరీమణులు ఇలాంటి దారుణాలకు పాల్పడి ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు ఏపి ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ .. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో హిందువుల దుస్థితి గురించి ఇలాంటి వార్తలు చూసిన ప్రతిసారీ నాకు చాలా బాధ కలుగుతుందన్నారు.. హేమ, వెంటిల ఆత్మహత్యల ఘటన నన్ను కలచి వేసింది'' అని పవన్ కల్యాణ్ భావోద్వేగం వ్యక్తం చేశారు.

కాగా.. పాకిస్థాన్‌లో మైనారిటీలైన హిందువులు అత్యంత దుర్భర పరిస్థితుల్లో కాలం గడుపుతున్నారు. హిందూ బాలికలకు కనీస రక్షణ కరువైంది. 15 రోజుల్లో నలుగురు హిందూ బాలికలు అపహరణకు గురవడంతో మైనారిటీలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తాజాగా పాకిస్థాన్‌లోని సింధ్‌లో ఇంటికి తిరిగి వెళ్తున్న ఓ హిందూ బాలికను దుండగులు అపహరించుకుపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఆమె జాడ తెలియడం లేదు. హిందువులు, ఇతర మైనారిటీలు పాకిస్థాన్ జనాభాలో కేవలం 3.5 శాతం మంది మాత్రమే ఉన్నారు. ఈ మైనారిటీలంతా మెజారిటీ ముస్లింల చేతుల్లో మత హింసకు గురవుతున్నారు. బలవంతపు మతమార్పిడులను నిరోధించేందుకు ఉద్దేశించిన బిల్లును గత ఏడాది అక్టోబరులో పార్లమెంటరీ ప్యానెల్ తిరస్కరించింది.

పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్, హైదరాబాద్ పట్టణంలో ఇటీవల ఓ హిందూ బాలిక చంద్ర మహారాజ్‌ను కొందరు దుండగులు అపహరించారు. బాధితురాలి తల్లిదండ్రులు చెబుతున్నదాని ప్రకారం, చంద్రను ఫతే చౌక్ ప్రాంతంలో కిడ్నాప్ చేశారు.

# భారతదేశపు తొలి హైడ్రోజన్ రైలు వచ్చేస్తోంది..! త్వరలోనే ఈ మార్గంలోనే ట్రయల్ రన్..!

న్యూఢిల్లీ, నవంబర్ 18భారత దేశపు తొలి హైడ్రోజన్ ట్రైన్ పట్టాలెక్కేందుకు సిద్ధమైంది. డిసెంబర్ నెలాఖరులో ట్రయల్ రన్ జరుగబోతున్నది. ఇక వచ్చే ఏడాది అందుబాటులోకి రాబోతున్నది. తొలిసారిగా ఈ రైలు జింద్ ? సోనిపట్ మార్గంలో నడువనున్నది. ఢిల్లీలో డివిజన్‌లోని 89 కిలోమీటర్ల మార్గంలో రాకపోకలు సాగిస్తుంది. 2030 నాటికి భారత్‌లో కార్బన ఉద్గారాలను తగ్గించాలని కేంద్రం కసరత్తు చేస్తున్నది. ఇందులో భాగంగా హైడ్రోజన్ రైళ్లను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ప్రస్తుతం భారతీయ రైల్వేలో ఎలక్ట్రిక్, డీజిల్‌తో రైళ్లు నడుస్తున్నది. ప్రస్తుతం కొత్తగా హైడ్రోజన్‌తో రైలును నడిపించేందుకు ప్రయత్నిస్తున్నది. భారతీయ రైల్వేశాఖ భారీ ప్రణాళికలో భాగంగా నేషనల్ హెరిటేజ్, కొండ ప్రాంతాల్లో 35 హైడ్రోజన్ రైళ్లను నడపాలని భావిస్తున్నది.

ఈ ప్రాజెక్టుకు హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్‌గా పేరు పెట్టింది. హైడ్రోజన్ రైళ్లు పర్యావరణానికి మేలు చేస్తాయి. వాటితో కాలుష్యం ఏమాత్రం ఉండదు. 2030 నాటికి రైల్వేలు తమను తాము నెట్ జీరో కార్బన్ ఎమిటర్‌గా తీర్చిదిద్దుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ఇందులో హైడ్రోజన్ రైళ్ల లక్ష్య సాధనలో కీలకంగా మారనున్నాయి. ఇందుకోసం రైల్వేశాఖ మరిన్ని చర్యలు తీసుకుంటోంది. ఈ రైళ్లలో హైడ్రోజన్‌తో విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. హెచ్ఓజీ సాంకేతికతతో రైలుకు అవసరమైన విద్యుత్ అంతా లోకోమోటివ్‌లోనే ఉత్పత్తి కానున్నది. అదే సమయంలో ఆ మార్గాల్లో రైల్వేశాఖ చెట్లను నాటడంతో పాటు రైల్వేస్టేషన్లలో సోలార్ ప్లాట్లను సైతం ఏర్పాటు చేస్తున్నది. హైడ్రోజన్ రైలు ప్రాజెక్టు కోసం రైల్వేశాఖ భారీగా ఖర్చు చేస్తోంది.

ఈ ఏడాది బడ్జెట్‌లో 35 హైడ్రోజన్ రైళ్లకు రూ.2800 కోట్లు కేటాయించింది. అలాగే, హెరిటేజ్ మార్గాల్లో హైడ్రోజన్ సంబంధిత మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేకంగా రూ.600 కోట్లు ఇచ్చింది. అంతేకాకుండా డీజిల్‌తో నడిచే డెము రైలును.. హైడ్రోజన్‌తో నడిపే ప్రాజెక్ట్‌ను కూడా రైల్వే ప్రారంభించింది. ఇందుకోసం రూ.111.83 కోట్ల కాంట్రాక్టు ఇచ్చింది. ఈ ప్రాజెక్టు కింద రైలులో హైడ్రోజన్‌తో విద్యుత్ ఉత్పత్తి జరిగేలా ఏర్పాట్లు చేస్తారు. గ్రౌండ్ లెవెల్‌లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ప్రస్తుతం హైడ్రోజన్ రైలు ప్రాజెక్ట్ భారతీయ రైల్వేలకు ప్రతిష్టాత్మకంగా మారింది. ఈ ప్రాజెక్ట్ పర్యావరణానికి ప్రయోజనకరంగా ఉండనున్నది.

# అవును నేను గులామ్‌నే.. సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి ఘాటు జవాబు



**-హామీలు ప్రశ్నిస్తే.. వ్యక్తిగత విమర్శలు**
**-కాంగ్రెస్, బీఆర్ఎస్‌తో భ్రష్టుపట్టిన రాజకీయాలు**
**-ఏడాది కావస్తున్నా హామీల అమలు శూన్యం**
**-బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు ఏమీ తేడా లేదు**
**-గట్టిగా ప్రశ్నస్తే వ్యక్తిత్వ హననం చేస్తున్న పార్టీలవి**
**-బీజేపీ బూత్ కమిటీ సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్, నవంబర్ 18:కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు పెద్ద తేడా ఏమీలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలనతో ఎలాంటి మార్పు రాలేదన్నారు. కాంగ్రెస్ నేతల గాలి మాటలతో ప్రజలు విసిగిపోయారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన బూత్ కమిటీల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు.

**వారివన్నీ గాలి మాటలే..**

కాంగ్రెస్ లీడర్ల గాలి మాటలతో ప్రజలు విసిగిపోయారని కిషన్‌రెడ్డి అన్నారు. వ్యక్తులను విమర్శించడమే రాజకీయం అనుకుంటున్నారని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నాయని ఫైర్ అయ్యారు. రెండు పార్టీల నేతల మాటలు జుగుప్సాకరంగా ఉన్నాయని.. బాధ్యతారహితంగా ఇరు పార్టీల నేతలు రాష్ట్ర రాజకీయాలను కలుషితం చేస్తున్నారని కేంద్రమంత్రి వ్యాఖ్యానించారు. అన్ని రకాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీయించిందని ఫైర్ అయ్యారు. ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా అబద్దపు ప్రచారం చేస్తున్నారన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలు ఏమయ్యాయని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ నేతలు ఇటలీకి గులాంలని.. తాను ఎవరికీ గులాం కాదని కిషన్‌రెడ్డి అన్నారు. భారతీయు లకు మాత్రమే తాము గులాముల న్నారు.. వ్యక్తిగతంగా బురదచల్లే ప్రయత్నం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్నాయని మండిపడ్డారు. తాత్కాలికంగా ప్రజలు వారికి జై కొట్టవచ్చు కానీ ఎక్కువసార్లు ప్రజలను ఎవరు మోసం చేయలేరన్నారు. నిర్మాణాత్మకమైన రాజకీయాలు చేసే వారికే ప్రజలు అండగా ఉంటారని చెప్పారు. తెలంగాణలో ఉన్నంత దిగజారుడు రాజకీయాలు మరే రాష్ట్రంలో లేవన్నారు. మూడు వందల రోజులు పూర్తయినా.. హామీల అమలు చేయగలరా? అని ప్రశ్నించారు. అలాగే, బీఆర్ఎస్, బీజేపీ ఎప్పటికీ ఒక్కటి కాదని కామెంట్స్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో ఎలాంటి మార్పు రాలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ పాలన సాగుతోంది.

# ఫార్మా కంపెనీపై ఎందుకంత ప్రేమ.. డీకే అరుణ



కొడంగల్, నవంబర్ 18 కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో ఫార్మా కంపెనీకి స్థలం ఇవ్వని గ్రామస్థులపై దాడి ఘటనను బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రంగా ఖండించారు. ఫార్మా కంపెనీలపై ముఖ్యమంత్రికి ఎందుకంత ప్రేమ అని ప్రశ్నించారు. సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న 16 మంది లగచర్ల బాధితులతో బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్ అయ్యారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ.. ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని నిలదీశారు.

లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని రైతులు 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని పేర్కొన్నారు. రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే కలెక్టర్ ఒక్కరే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. పోలీసుల వైఫల్యంతోనే లగచర్ల ఘటన జరిగిందని డీకే అరుణ అన్నారు. సీఎం రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను భయపెట్టారని తెలిపారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పారన్నారు. ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారని పేర్కొన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వాళ్లను వదిలేసి మిగతా వాళ్లను అరెస్ట్ చేశారని అన్నారు. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వాళ్లను కలిసి మాట్లాడితే బాగుండేదని అన్నారు. కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేపించి ఇలా చేయడం కరెక్టు కాదని స్పష్టం చేశారు.

సీఎం సోదరుడు అక్కడికి వెళ్ళవచ్చు కానీ నన్ను అక్కడికి వెళ్లకుండా ఎందుకు అడ్డుకున్నారని డీకే అరుణ ప్రశ్నించారు. రైతులతో దౌర్జన్యంగా బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారని తెలిపారు. మీరు సీఎం అయితే మా నియోజకవర్గం బాగుంటుందని అనుకుంటే మీరు జనాలపై కక్ష కట్టారన్నారు. సీఎంకు ఫార్మా కంపెనీలపై అంత ప్రేమ ఎందుకని నిలదీశారు. ఓటేసి గెలిపించిన జనాల కాంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు.

సీఎం కొడంగల్ వాసులు కాదు వలన వచ్చారని డీకే అరుణ తెలిపారు. మీకు నచ్చిన వారికి కంపెనీలు అప్పజెప్పడానికే ఫార్మా కంపెనీలు పెడుతున్నారని మండిపడ్డారు. వెంటనే లగచర్ల బాధితులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంథాలు వద్దని.. నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యమని అన్నారు. గర్భిణీ స్త్రీ అని చూడకుండా ఇలా చేయడం దారుణమని అన్నారు. సీఎం రేవంత్ అహంకారం వీడాలని.. ఒప్పించి భూములు తీసుకోవాలని సూచించారు.

# టిటిడి పాలక మండలి కీలక నిర్ణయాలు...



తిరుపతి, నవంబర్ 18: శ్రీవాణి ట్రస్ట్ రద్దు, శారద పీఠం భూములు స్వాధీనం, అన్యమత ఉద్యోగులను ఇతర శాఖలకు బదిలీ చేయాలని టిటిడి పాలక మండలి నిర్ణయించింది.. కొత్తగా ఛైర్మన్ గా నియమితులైె బిఆర్ నాయుడు నేతృత్వంలో నేడు జరిగిన టిటిడి పాలక మండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ఈ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ముఖ్యంగా తిరుమలలో రాజకీయాలు మాట్లాడటాన్ని నిషేధించినట్లు స్పష్టం తెలిపారు.

టీటీడీలో పనిచేసే అన్యమత ఉద్యోగులను ప్రభుత్వానికి బదిలీ చేయాలని నిర్ణయాన్ని తీసుకున్నట్లు వివరించారు. శ్రీవాణి ట్రస్టు పేరు రద్దు చేసి , టీటీడీ ఖాతాకు శ్రీవాణి ట్రస్ట్ అకౌంట్ అనుసందానం చేయాలని నిర్ణయించిందన్నారు. తిరుమలలో విశాఖ శారధాపీఠం లీజును రద్దు చేసి భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు.

సామాన్య భక్తులకు 2,3 గంటల్లో సర్వదర్శనం కలిగేలా చర్యలు తీసుకోనున్నామని వివరించారు. తిరుమలకు టూరిజం ప్యాకేజీలన్నీ రద్దు చేసి, పర్యాటక శాఖ ద్వారా ఇచ్చే దర్శన టికెట్లు రద్దు చేస్తున్నామని ప్రకటించారు. ప్రైవేటు బ్యాంకుల్లోని టీటీడీ నగదు ప్రభుత్వ బ్యాంకుల్లోకి బదిలీ చేయనున్నట్లు చైర్మన్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ముంతాజ్ హోటల్ అనుమతి రద్దు చేసినట్లు నాయుడు వివరించారు.

తిరుపతి ప్రజలకు ప్రతి నెల మొదటి మంగళవారం దర్శనానికి అవకాశం కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తిరుపతిలో నిర్మించిన ఫ్లై ఓవర్‌కు గరుడ వారధి పేరును పునరుద్ధరించింది. తిరుమలలో అతిథి గృహాలకు సొంతపేర్లు పెట్టరాదని టీటీడీ పాలక మండలి నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు.

టిటిడి పాలక మండలి నిర్ణయాలు

ఆర్టిఫిషల్ ఇంటిలిజెంట్ సహాయంతో సామాన్య భక్తులు మూడు గంటల్లో దర్శన భాగ్యం

అన్యమత ఉద్యోగస్తులతో మాట్లాడుతాం.. విఆర్ఎస్ తీసుకుంటే విఆర్ఎస్ ఇస్తాం?. లేకుంటే ఇతర శాఖలకు బదిలీ చేస్తాం

శ్రీనివాస సేతు కు గరుడ వారధిగా పేరు మార్పు

20 ఎకరాల్లో దేవలోక్ ప్రాజెక్ట్ ఇవ్వడం జరిగింది?.

ఆ స్థలంలో ఇప్పుడు ముంతాజ్ హోటల్ కన్స్ట్రక్షన్ చేపట్టారు

ఆ ప్రభుత్వ స్థలాన్ని టీటీడీకి అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరనున్నాం

తిరుమలలో రాజకీయాలు ప్రసంగాలు నిషేధం, మాట్లాడితే కేసులు పెట్టే విధంగా చర్యలు

స్థానికులకు దర్శన భాగ్యం కల్పన?. ప్రతి నెల మొదటి మంగళవారం దర్శన భాగ్యం కల్పిస్తాం

శ్రీవాణి ట్రస్ట్ రద్దు చేసి?. వేరొక ట్రస్ట్ లో విలీనం చేస్తాం

ప్రైవేట్ బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లను గవర్నమెంట్ బ్యాంకుల్లో డిపాజిట్ చేసే విధంగా చర్యలు

నిత్య అన్నదానంను మరింత మెరుగుపరిచేలా చర్యలు?

మెనూ లో మరిన్ని ఆహార పదార్థాలు అందుబాటులో తీసుకొస్తాం

టీటీడీ ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానం ఇవ్వాలని నిర్ణయం

# అసెంబ్లీ సాక్షిగా టిట్కో ఇళ్ల కష్టాలు తెలియజేసిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**-అభినందనలు తెలియజేసినజాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ వ్యవహారాల ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్**

విజయవాడ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గడచిన ఐదేళ్లగా టిట్కో ఇళ్ల పరిస్థితిలో ఎటువంటి మార్పులు రాకపోగా సినిమా కష్టాలు లాగా పరిస్థితులు మారిపోయాయని జరుగుతున్న గందరగోళంలో వాస్తవాలు ఏంటి వాటికి చేయాల్సిన మార్పులు ఏంటి అనే విషయం ప్రతి చోట గందరగోళంగా ఉన్న పరిస్థితుల్లో నేడు ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అసెంబ్లీ సాక్షిగా విశదీకరించారు. రాష్ట్రంలో టిట్కో బాధితుల కష్టాలను వాటి పరిష్కారం మార్గాలను వాస్తవాలు తెలియజేసి జరగాల్సిన వాస్తవాలు అనగా బ్యాంకు కి ప్రభుత్వమే ప్రజలకు డబ్బుకు గ్యారెంటీగా ఉండి ఈ నిర్మాణాలను వేగవంతం చేసి పూర్తి చేస్తే మాత్రమే మోక్షం ఉంటుందని పేర్కొన్నారు.ప్రజలకు అనేక రకాలుగా సిబిల్ బ్యాంకు లో ఇబ్బందులు లబ్ధిదారుల వయసు అనేక రకాల ఇబ్బందులు ముడిపడి ఉన్న ప్రభుత్వం అండగా ఉండి లబ్ధిదారులకు న్యాయం చేయాలని ప్రత్యేక విజ్ఞప్తి చేయడం పట్ల ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్యకి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ వ్యవహారాల ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ ప్రజాసంఘాల తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఇలాగే ప్రతి ఎమ్మెల్యే ప్రతిపక్షం లేని శాసనసభలో ప్రజా అవసరాల పట్ల గొంతుకై నిలబడాలని పిలుపునిచ్చారు. టీట్కో ఇల్లా లబ్ధిదారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు త్వరగా పరిష్కారం చేయాలని వేణుమాధవ్ విజ్ఞప్తి చేశారు

# ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్.. స్థానిక సంస్థల ఎన్నికల పోటీదారుల్లో ఆనందం

అమరావతి, నవంబర్ 18: స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపి కబురును అందించింది. ఇప్పటివరకు ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉన్న ప్రధాన అర్హతల్లో ఒకటిని తొలగించి చేసిన సవరణకు సోమవారం జరిగిన ఏపీ శాసనసభ ఆమోదం తెలిపింది. వీటితో పాటు మరి కొన్ని బిల్లులకు పచ్చ జెండా ఊపింది.

ఇద్దరు కంటే ఎక్కువ మంది సంతానం ఉన్న వారు పోటీకి అనర్హులు కాగా ఇకపై ఆ నిబంధనను సడలించింది. ఎంత మంది పిల్లలున్నా పోటీ చేసేందుకు అవకాశం కల్పించేలా నిబంధనలను మారుస్తూ తీసుకొచ్చిన బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. ఏపీ పంచాయతీరాజ్ బిల్లు- 2024, ఏపీ మున్సిపల్ సవరణ బిల్లు- 2024, ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లు-2024లకు ఆమోదం తెలిపింది. ఏపీ సహకార సంఘం సవరణ, ఏపీ మెడికల్ ప్రాక్టిషనర్స్ రిజిస్ట్రేషన్, ఆయుర్వేదిక్ హోమియోపతి మెడికల్ ప్రాక్టిషనర్స్ , ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ సవరణ బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పు కనక

**- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్...**

హైదరాబాద్ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తప్పు కప్పిపుచ్చుకునేందుకే కేటిఆర్ ఢిల్లీ ఎస్సి, ఎస్టీ కమిషన్ ముందుకు పోయిండని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు.సోమవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నియోజకవర్గంలో గొడవ చేస్తే హైలెట్ అవుతామని కేటీఆర్ నరేందర్ రెడ్డి ని ఉసిగొల్పిండని,లగచర్ల లో రాళ్లు,కర్రలు దొరకవు ఫ్రీ ప్లాన్ గా రాళ్లు, కర్రలు తెప్పించుకొని అధికారులపై దాడులు చేసింర్రని,మీ ప్రభుత్వం లో కలెక్టర్ల తో కాళ్లు మొక్కించుకొని ,మా ప్రభుత్వంలో దాడులు చేస్తారా?అని నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి రేవంత్ తెలంగాణా ను సుభిక్షంగా ఉండాలని కష్టపడి పని చేస్తున్నారురేవంత్ రెడ్డి నిప్పు కనకనిప్పు కనకను ముట్టుకున్నారు..మీరు కాలిపోతారు

# క్రీడారంగంలో గెలుపు ఓటములు సహజం

**-వాటి నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉంటుంది**



సంగారెడ్డి నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్); క్రీడారంగంలో గెలుపు ఓటములు సహజమని వాటి నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉంటుందని బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ అన్నారు.అందులో భాగంగా ముందు ముందు జరగబోయే క్రికెట్ టోర్నమెంట్లలో పాల్గొనడానికి క్రికెట్ క్రీడారంగంలో ఎంతో నైపుణ్యం అవసరమని అన్నారు.. సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామంలో ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ ఎండి.మోయిన్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యొక్క ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ముఖ్య బృందం పిలుపుమేరకు ఫైనల్ క్రికెట్ మ్యాచ్ కు బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ మోయిన్ పాషా, టీ.జి.ఎఫ్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మమత, ఉప సర్పంచ్ ఎండి మగ్దుం , మాజీ సర్పంచ్ సయ్యద్ అజీమ్ ఘనంగా శాలువాలతో పూలమాలతో సన్మానించారు. అనంతరం సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మద్దికుంట గ్రామం యొక్క భవిష్యత్తు యువకుల చేతుల్లో ఉందని అందుకు యువకులను మంచి మార్గంలో నడిపించేందుకు ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ను ఎండి మోయిన్ పాషా నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. అదేవిధంగా ఫైనల్ క్రికెట్ మ్యాచ్ లో విజయం సాధించిన ఎం.కె బాయ్స్ క్రికెట్ టీంకు మరియు ఫైనల్ వరకు వచ్చిన ఎం.కె వరియర్స్ క్రికెట్ టీంకు అభినందనలు తెలుపుతూ ముందు ముందు మద్దికుంట గ్రామానికి క్రికెట్ క్రీడారంగంలో మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ ఎండి మోయిన్ పాషా మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి సహకరించిన హర్షద్, వెంకట్ రెడ్డి, నజీర్, ముక్తార్, తోటి మిత్ర బృందానికి మరియు మద్దికుంట గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియుజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మద్దికుంట గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబ సమగ్ర సమాచారాన్ని సేకరించాలి

**-జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల వివరాలు సమగ్ర సర్వేలో నమోదు చేసిన మున్సిపల్ కమిషనర్, ఎన్యుమరేటర్లుజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్, నవంబర్ 18: సోమవారం, మెదక్ పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమగ్ర కుటుంబ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకోవడం జరిగింది

సమగ్ర కుటుంబ సర్వే సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజల సహకారంతో సమగ్ర కుటుంబ సర్వే ప్రశాంతంగా కొనసాగుతుందని నిన్నటి వరకు 62.93% సమగ్ర కుటుంబ సర్వే నమోదయిందని 1,37, 673 కుటుంబాలకు.సమగ్ర సమాచారాన్ని సేకరించామని ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా ప్రతి కుటుంబం సమాచారాన్ని సేకరించిన సమాచార ఫార్మ్‌లను గోప్యంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు

# బిజెపిలో చేరిన ఆప్ నేత కైలాష్ గహ్లోట్



న్యూ ఢిల్లీ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )శ్రీ;ఆమ్ ఆది పార్టీ(ఆప్) కు రాజీనామా చేసిన ఢిల్లీ మాజీ రవాణా మంత్రి కైలాష్ గహ్లోట్ భారతీయ జనతా పార్టీ(బిజెపి)లో చేరారు. సోమవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పాండా సమక్షంలో ఆయన కాషాయ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కమలం జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాగా, ఆదివారం ఆప్ పార్టీకి, మంత్రి పదవికి కైలాష్ రాజీనామా చేశారు. అనంతరం ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. నిన్న ఆప్ కు రాజీనామా చేసిన కైలాష్.. ఇవాళ బిజెపిలో చేరడంతో చర్చనీయాంశంగా మారింది. ముందుగానే నిర్ణయించుకుని ఆప్ రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. కైలాష్ రాజీనామాపై ఆప్ నేతలు బిజెపి ఆగ్రహం వ్యక్తం చేశారు. కైలాష్ ను ఈడీ, సీబిఐ దర్యాప్తు సంస్థల ద్వారా భయపెట్టడంతోనే పార్టీకి రాజీనామా చేసినట్లు ఆరోపిస్తున్నారు.

# సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టియుసి సెక్రటరీ మనోజ్ వర్మ

హైదరాబాద్ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్- INTUC సెక్రటరీ గా మరియు సోషల్ మీడియా ఇంచార్జ్ గా మనోజ్ వర్మ కారుకూరి నియామిఒతులైనారు.

ఐఎన్టియుసి అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ కేంద్ర కమిటీ సెక్రటరీ గా మరియు సోషల్ మీడియా ఇంచార్జ్ గా శ్రీరాంపూర్ ఏరియాలోని SRP 3& 3A గనిలో జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తున్న మనోజ్ వర్మ కారుకూరి ను నియమిస్తూ INTUC జాతీయ అధ్యక్షులు జీ. సంజీవరెడ్డి గారు, సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ గారు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మనోజ్ వర్మ కారుకూరి మాట్లాడుతూ...తనపై నమ్మకంతో యూనియన్ కేంద్ర కమిటీలు బాధ్యతలు అప్పగించారని తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అహర్నిశలు కార్మికుల సమస్యలపై పోరాడుతూ వారి న్యాయమైన హక్కుల సాధనకు కృషి చేస్తూ ఐఎన్టియుసి యూనియన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనకు అవకాశం ఇచ్చినందుకు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ అధ్యక్షులు సంజీవరెడ్డి గారికి, సెక్రెటరీ జనరల్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రూ.50వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పంచాయితీ రాజ్ ఏఈ

మహబూబ్‌నగర్, నవంబర్ 18: పంచాయతీరాజ్ డిపార్ట్ మెంట్ లో ఏఈగా పనిచేస్తున్న పాండురంగారావు లంచం తీసుకుంటూ సోమవారం ఏసీబీకి పట్టుబడ్డాడు. ఏసీబీ డీఎస్పీ కృష్ణయ్య గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలోని రాజశ్రీ గార్లపాడు గ్రామంలో రూ.35 లక్షల నిధులతో మైనార్టీ కమిటీ హాల్ నిర్మాణం చేపట్టారు.

నిర్మాణం పూర్తయ్యి ఆరు నెలలు గడుస్తున్నా బిల్లులు కాకపోవడంతో పంచాయతీరాజ్ ఏఈ పాండురంగారావుని కాంట్రాక్టర్లు మహ్మద్ హుస్సేన్, జగదీశ్వర్ రెడ్డి, లాలు లక్ష్మీనారాయణలు ఎన్నోసార్లు బతిమాలారు. బిల్లులు చేయాలంటే లక్ష రూపాయలు ఇస్తే తప్ప చేయనని పాండురంగారావు మొండికేశాడు. చేసేదేమీ లేక బిల్లుల కోసం రూ.50,000 ఇస్తామని ఒప్పందం చేసుకున్నారు.ఆ తర్వాత ఏసీబీ అధికారులకు ముందస్తు సమాచారం అందించారు. సోమవారం యథావిధిగా పాండురంగారావుకి కాంట్రాక్టర్లు ఫోన్ చేసి రూ.50,000 ఎక్కడ ఇవ్వాలని అడిగారు. ఎర్రవల్లి చౌరస్తాలో ఒక షాపునందు ఇవ్వాలని చెప్పాడు. ప్లాన్ చేసిన కాంట్రాక్టర్లు పాండు రంగారావుకు రూ.50000 ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు.

